క్లుప్తంగా

గవర్నర్‌కు న్యూ ఇయర్ శుభాకాంక్షలు



గవర్నర్ దంపతులతో మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్

పటాన్‌చెరు టౌన్: గవర్నర్ తమిళిసైను ఆదివారం రాత్రి రాజ్‌భవన్‌లో బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గవర్నర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పటాన్‌చెరు అసెంబ్లీ కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి నరేశ్, ఆనంద్ పాల్గొన్నారు.

రంగోలి పోటీల్లో లక్డారం విద్యార్థుల ప్రతిభ



సర్టిఫికెట్లు అందజేస్తున్న రాథోడ్

పటాన్‌చెరు టౌన్: మండల పరిధిలోని లక్డారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు గత నెల 20, 21, 22 తేదీల్లో కంది అక్షయపాత్ర హరేకృష్ణ హెరిటేజ్ అధ్వర్యంలో నిర్వహించిన పలు పోటీల్లో ప్రతిభ కనబరించారు. రంగోలీలో మొదటి స్థానంలో నిలిచి జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు ఎంఈఓ పీపీ రాథోడ్, డ్రాయింగ్ టీచర్ శివకుమార్ చేతుల మీదగా సర్టిఫికెట్లు అందజేశారు.

నేడు వట్‌పల్లిలో 'తొలిమెట్టు'

వట్‌పల్లి(అందోల్): ప్రాథమిక స్థాయి విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంచాలనే ఉద్దేశంతో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న(టీఎల్ఎన్)తొలిమెట్టు మేళాను మంగళవారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు మండల నోడల్ అధికారి అశోక్‌కుమార్ తెలిపారు. భాషా పరిజ్ఞానంతో పాటు గణిత, చతుర్విధ ప్రక్రియలపై పట్టుసాధించేందుకు బోధనోపకరణలు ఉపయోగపడుతాయన్నారు. మండంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు బోధనోపకరణలను రూపొందించి ప్రదర్శించాలన్నారు. తొలిమెట్టు మేళా నిర్వహణను ఉపాధ్యాయులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మల్గికి బస్సు సౌకర్యం కల్పించండి

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని మల్గి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ సోమవారం బీఆర్ఎస్ నాయకుడు శ్రీపతి తదితరులు జహీరాబాద్ డీఎం.రజినీ కృష్ణకు వినతిపత్రం అందజేశారు. గ్రామం నుంచి నిత్యం వివిధ పనుల కోసం గ్రామస్తులు న్యాల్‌కల్, జహీరాబాద్, బీదర్ తదితర ప్రాంతాలకు వెళ్తుంటారని, బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల ప్రైవేట్ వాహనాల్లో వెళ్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని డీఎంను కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఆయన రూట్ సర్వే చేసిన అనంతరం బస్సు నడిపించే విషయాన్ని పరిశీలిస్తామని తెలిపారు.

కనుల పండువగా శ్రీనివాసుడి కల్యాణం



స్వామివారి కల్యాణంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తదితరులు

పటాన్‌చెరు టౌన్: పట్టణంలోని జేపీకాలనీలో శ్రీ వెంకటేశ్వర భక్త బృందం అధ్యక్షుడు సీసాల రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ శ్రీనివాస కల్యాణ మహోత్సవం సోమవారం కనుల పండువగా సాగింది. ముందుగా శ్రీవారిని రథంపై ఊరేగింపుగా తీసుకొచ్చారు. అనంతరం పెళ్లికి ముస్తాబు చేసి మండపాలన్ని తీసుకొచ్చి స్వామివారి కల్యాణం జరిపించారు. అనంతరం వేదపండితులు సుదర్శన హోమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొన్ని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ పూజల్లో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, సభ్యులు శ్రీనివాస్ ముదిరాజ్, మహేష్, భాస్కర్ ముదిరాజ్ పాల్గొన్నారు.

ముక్కోటి ప్రత్యేక పూజలు

పటాన్‌చెరు: ముక్కోటి ఏకాదశి పర్వదినాన ఆల్విన్ కాలనీ వెంకటేశ్వరస్వామి దేవాలయం, మండల పరిధిలోని లకడారంలోని పురాతన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. ఆలయాల్లోని ఉత్తరద్వారం ద్వారా స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యేను సన్మానించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయకుమార్, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, అమీన్‌పూర్ జెడ్పీటీసీ సభ్యుడు సుధాకర్ రెడ్డి, సర్పంచ్ లు సువర్ణ మాణిక్ రెడ్డి, సుధీర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, నేతలు దశరథరెడ్డి, వెంకట్ రెడ్డి, రాజు, మండల అధ్యక్షుడు పాండు పాల్గొన్నారు.

దేవాలయాలు కిటకిట

జిన్నారం(పటాన్‌చెరు): వైకుంఠఏకాదశి సందర్భంగా సోమవారం దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. బొంతపల్లిలోని భద్రకాళీ సమేతవీరభద్ర స్వామి దేవాలయం, గుమ్మడిదలలోని కల్యాణ వెంకటేశ్వరస్వామి దేవాలయానికి భక్తులు బారులుతీరారు. జిన్నారంలోని రామాలయంలో భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. బొల్లారంలో వెంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులు ఉదయం నుంచే ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నారాయణఖేడ్: వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని పట్టణంలోని రామ మందిరంతో పాటు హన్మంతరావుపేటలోని వేంకటేశ్వర ఆలయాలు సోమవారం కిటకిటలాడాయి. పట్టణంలోని రామ మందిరంలో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి జయశ్రీ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్తర ద్వారం నుంచి భక్తులకు స్వామివారి దర్శనానికి అవకాశం కల్పించారు. అభిషేకం పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పూజారి మోహన్‌పంతులు, గురుస్వామి కోటగిరి నర్సింలు సేట్, సత్యం సేట్, అయ్యప్ప దీక్షదారులు పాల్గొన్నారు.

దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు

మునిపల్లి(అందోల్): ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని దేవతామూర్తులకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం మండలంలోని మన్‌సాన్‌పల్లి గ్రామ శివారు, తాటిపల్లి ఎల్లమ్మ అమ్మవారికి, అంతారం జీవన్ముక్త మహారాజ్ సంస్థానంలో పాండురంగ విఠలేశ్వర, రుక్మాబాయి దేవతామూర్తులు, మక్తక్యాసారం ఆత్మానందాశ్రమంలో పరమహంస పరివ్రాజకాచార్య మదవానంధ సరస్వతీ స్వామి, శ్రీ భగవద్భక్త పరాగ పూజ్య పాదగురురాజయోగి వెంకటస్వామి గురుమూర్తులకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమానికి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదం పంపిణీ చేశారు.

సదాశివపేటలో..

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): భక్తుల గోవింద నామస్మరణ.. అన్నమయ్య సంకీర్తనల నడుమ భక్త కోటి కలియుగ దైవం ఆ ఏడుకొండల వేంకటేశ్వరుడు ఉత్తరద్వార దర్శనమిచ్చి భక్తులను పులకింపజేశాడు. సోమవారం వైకుంఠఏకాదశిని పురస్కరించుకొని మండల పరిధిలోని వెంకటాపూర్, కంబాలపల్లి గ్రామాల్లో వేంకటేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు భక్తులు తెల్లవారుజామున నుంచే బారులు తీరారు. దీంతో వెంకటాపూర్, కంబాలపల్లి పరిసర ప్రాంతాలు గోవింద నామస్మరణతో మారుమోగాయి. రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్ కుటుంబ సభ్యులతో కలిసి వెంకటాపూర్, కంబాలపల్లి వెంకటేశ్వర స్వామి దర్శించుకున్నారు. సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు, మున్సిపల్ కౌన్సిలర్ పులిమామిడి రాజు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గడీల రాంరెడ్డి తదితరులు స్వామివారి దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఆలయాలకు విరాళాలు ప్రకటించారు.



కల్యాణాన్ని వీక్షించేందుకు వచ్చిన భక్తజనం



వెంకటాపూర్‌లోచింతా ప్రభాకర్

రామచంద్రాపురం(పటాన్‌చెరు): బీహెచ్ఈఎల్ కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాలు ముక్కోటి ఏకాదశి సందర్భంగా సోమవారం భక్తులతో కిటకిటలాడాయి. ఉత్తర ద్వారం ద్వారా స్వామి వారిని దర్శించుకున్నారు.

మునిపల్లి(అందోల్): వెల్పుకొండ రామచలం గుట్ట శ్రీ సీతారామ దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న ఆత్మానందాశ్రమ పీఠాధిపతి భగద్భక్త పరాగ పూజ్య పాద గురు రాజయోగి వెంకటస్వామి

కంగ్టి(నారాయణఖేడ్): మండలంలోని దామర్‌గిద్దా శివారులోని లక్ష్మీవేంకటేశ్వర ఆలయంలో ఉత్తర ద్వార దర్శనానికి భక్తులు తరలివచ్చారు. ఏకాదశి సందర్భంగా వార్‌కరీ భక్తుల భజనలతో తుర్కవడ్‌గాంకు చెందిన నందు మహారాజ్ సంకీర్తన ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.

తపస్ కేలండర్ ఆవిష్కరణ



కేలండర్‌ను ఆవిష్కరించిన ఎంఈఓ

రాయికోడ్(అందోల్): రాయికోడ్‌లోని మండల వనరుల కేంద్రంలో సోమవారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) నూతన సంవత్సర కేలండర్‌ను ఆ సంఘం మండల అధ్యక్షుడు కృష్ణ, మండల విద్యాధికారి శ్రీనివాస్‌తో కలిసి ఆవిష్కరించారు. కొత్త ఏడాదిలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిని మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు ఉపాధ్యాయులు, సంఘాలు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు, ఉపాధ్యాయులు కృష్ణ, నర్సింలు, సుధాకర్, యాదయ్య, ప్రవీణ్, సీఆర్‌పీలు జనార్ధన్, దత్తు, తదితరులు ఉన్నారు.

జహీరాబాద్ టౌన్: డీసీసీబీ బ్యాంక్ నూతన సంవత్సరం కేలండర్‌ను డీసీఎంఎస్ ఉమ్మడి మెదక్ జిల్లా చైర్మన్ ఎం.శివకుమార్ ఆవిష్కరించారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని కేలండర్‌ను ఆవిష్కరించారు. రైతులు డీసీసీబీ బ్యాంక్ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకొవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ అభినవ్, ఫీల్డ్ ఆఫీసర్ విజయ్‌కుమార్, ఝరాసంగ కేతకి సంగమేశ్వర్ ఆలయ మాజీ చైర్మన్ నర్సింహారెడ్డి, నాయకులు బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్

సంగారెడ్డి టౌన్: అల్లాదుర్గం సిటిజెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 6వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని సంగారెడ్డిలోని ఓ ఫంక్షన్ హాలులో సోమవారం నూతన సంవత్సర కేలండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం విద్యా, ఉద్యోగాల్లో ప్రతిభ కనబర్చిన వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు రాంగారి శ్రీనివాస్ గుప్త, సారా ప్రభాకర్ గౌడ్తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన అధికారులు

జహీరాబాద్: ఎమ్మెల్యే కె.మాణిక్‌రావును ఆయా శాఖల అధికారులు కలిసి కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ శాఖ ఏడీఏ భిక్షపతి, ఏఓలు ప్రవీణ, లావణ్య, వినోద్‌కుమార్, మండల పరిషత్ అధికారులు సుమతి, సుజాతా నాయక్, ఏఈఓలు మర్యాద పూర్వకంగా కలిశారు.

రేషన్ కార్డులు అందజేయాలి

కంది(సంగారెడ్డి): అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు అందజేయాలని సీపీఐ మండల నాయకులు ఎంఏ.ఖాజా ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కొత్తగా రేషన్ కార్డుల కోసం పేదలు దరఖాస్తు చేసి, ఏళ్లు గడుస్తున్నా మంజూరు కావడం లేదన్నారు. అర్హులైన పేదలు డబ్బులు చెల్లించి నిత్యావసర వస్తువులను కొనుగోలు చేయలేక నానాఅవస్థలు పడుతున్నారన్నారు.

ఆర్థిక సాయం

జిన్నారం(పటాన్‌చెరు): బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని కృష్ణ ఇటీవల అనార్యోగంతో మృతి చెందాడు. ఇంటి పెద్ద మృతితో ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విషయం తెలుసుకున్న బీజేపీ నేత శివసాయి కృష్ణ కుటుంబ సభ్యులకు రూ. 10వేల ఆర్థిక సాయం సోమవారం అందించారు.

మన బడి పనుల పరిశీలన



నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎంఈఓ అంజయ్య

సదాశివపేట(సంగారెడ్డి): పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మన బస్తీ - మన బడి పనులను సోమవారం ఉదయం ఎంఈఓ దండు అంజయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన బస్తీ - మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల నూతన భవన నిర్మాణానికి రూ.2.25 కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. 12 తరగతి గదులు, డైనింగ్ హాలు నిర్మిస్తున్నామని, పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి పాఠశాల భవనం నిర్మాణం పూర్తవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం గుండప్ప, సీఆర్పీ రాజేశ్వర్‌లు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **ఎర్ర చెరువుకు కాపాడాలి**

సంగారెడ్డి టౌన్: సంగారెడ్డి పట్టణంలోని రాజంపేట ఎర్ర కుంట చెరువు కట్ట తుము స్థలం ఆక్రమణలకు గురి కాకుండా చర్యలు చేపట్టాలని ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షుడు శ్రీధర్ అన్నారు. కొద్దిరోజులుగా తుము స్థలాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారులు నకిలీ పత్రాలు సృష్టించి ఆక్రమణకు యత్నిస్తున్నారని పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం సంగారెడ్డి తహసీల్దార్, ఇరిగేషన్, మున్సిపల్ కార్యాలయాల్లో వినతిపత్రం అందజేశారు.

◆ **కన్‌సాన్‌పల్లి రెడ్డి సంఘం అధ్యక్షుడిగా గజేందర్**

జోగిపేట(అందోల్): మండలంలోని కన్‌సాన్‌పల్లి గ్రామ రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం రెడ్డి సంఘం ఆవరణలో ఈ ఎన్నిక జరగగా అధ్యక్షుడిగా బగిలి గజేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఆశిరెడ్డి రుక్మారెడ్డి, కోశాధికారిగా నోమన్నగారి చిన్న వెంకట్‌రాంరెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

◆ **దరఖాస్తుల స్వీకరణ**

జహీరాబాద్: పట్టణంలోని 65వ జాతీయ రహదారిపై నూతనంగా నిర్మించిన దుకాణాల సముదాయంలోని దుకాణాలను అద్దెలకు కేటాయించేందుకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి తెలిపారు. ఈనెల 3 నుంచి 9 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. 12న ఉదయం 11 గంటలకు వేలం పాటలను నిర్వహిస్తామన్నారు.

◆ **జోరుగా బెల్టుషాపుల నిర్వహణ**

మనూరు(నారాయణఖేడ్): మనూరు, నాగల్‌గిద్ద మండలాల్లో బెల్టుషాపుల జోరు కొనసాగుతండంతో ఆయా గ్రామాల్లోని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మనూరు, నాగల్‌గిద్ద ప్రధాన రహదారుల వెంట వెలసిన దాబాహోటళ్లలో సైతం విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు తగు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

◆ **ఘనంగా మల్లికార్జున స్వామి కల్యాణోత్సవం**

సంగారెడ్డి టౌన్: సంగారెడ్డి మండలం కులబ్‌గూర్ గ్రామంలో నాలుగు రోజులుగా జరుగుతున్న భ్రమరాంబ మల్లికార్జున స్వామి కల్యాణ మహోత్సవానికి సోమవారం రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్ హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు.

◆ **ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన**

మనూరు(నారాయణఖేడ్): మండలంలోని రాయిపల్లిలో డీసీసీ బ్యాంకు వట్‌పల్లి శాఖ ఆధ్వర్యంలో ఐకేపీ మహిళాసంఘాలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించినట్లు ఏపీఎం వంశీ కృష్ణ సోమవారం తెలిపారు. బ్యాంకు సేవలు, బంగారు ఆభరణాలపై రుణాలు, విద్యా, వ్యాపార రుణాలకు సంబంధించి వివరించినట్లు పేర్కొన్నారు.

◆ **వృథాగా పోతున్న నీరు**

కోహీర్(జహీరాబాద్): వాల్వుల లీకేజీతో మండలంలోని మూడు ప్రాంతాల్లో మిషన్ భగీరథ తాగునీరు వృథాగా పోతోంది. కవేలి క్రాస్‌రోడ్డు సమీపంలోని వెంచర్ ఎదుట, ఏడాకులపల్లి రోడ్డు వెంచర్ ఎదుట రోడ్డు పక్కన సోమవారం మధ్యాహ్నం వాల్వు లీకేజీతో నీరు వృథాగా పోయింది. మండల కేంద్రం కోహీర్ పట్టణంలోని ఘడీ మజీదు వద్ద ఉదయం నీరు రోడ్డుపై ప్రవహించి, పాత బస్టాండ్ వరకు ప్రవహించడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. వెంటనే వాల్వుల లీకేజీలను అరికట్టే చర్యలు తీసుకోవాలని ప్రజలు, అధికారులను కోరుతున్నారు.

ప్రతిఇంటికి మిషన్ భగీరథ నీరు



సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు: మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందిస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్‌పూర్ మండల పరిధిలోని జానకంపేట గ్రామంలో 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన మిషన్ భగీరథ ట్యాంక్ నిర్మాణ పనులకు, కిష్టారెడ్డిపేటలోని వెంకటరమణ కాలనీ, లక్ష్మీ నగర్ కాలనీలలో జీవీఆర్ ఎంటర్ ప్రైజెస్ సంస్థ సౌజన్యంతో 70 లక్షల రూపాయల అంచనా వ్యయంతో తలపెట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ నూతన కాలనీలకు సైతం ప్రణాళికాబద్ధంగా మంచినీరు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పీటీసీ సభ్యుడు సుధాకర్ రెడ్డి, సర్పంచ్‌లు కృష్ణ, పాండు యాదవ్, నేతలు రాజు, సత్యనారాయణ, రాజు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలు

జిన్నారం(పటాన్‌చెరు): ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన జిన్నారంలో రూ.1.56కోట్లతో నిర్మించనున్న ప్రభుత్వ ఆస్పత్రి నూతన భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే సోమవారం శంకుస్థాపన చేశారు. అనంతరం దర్గా వద్ద రూ. 20లక్షలతో నిర్మించనున్న వాటర్ ట్యాంక్, సోలక్‌పల్లిలో రూ.1.10కోట్లతో నిర్మించనున్న ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ భవన పనులకు కూడా శంకుస్థాపన చేశారు. అనంతరం జిన్నారంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్యతో పాటు వైద్య సేవలు భారీగా పెరిగాయన్నారు

బీఆర్ఎస్ హయాంలోనే వైద్యరంగంలో విప్లవం

ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి



సిర్గాపూర్‌లో పీహెచ్‌సీ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

కంగ్టి(నారాయణఖేడ్): బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రంలో వైద్యరంగం విప్లవాత్మకమైన మార్పులు సంతరించుకుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని సిర్గాపూర్ మండల కేంద్రంలో సోమవారం రూ.1.56 కోట్లతో ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో వైద్య కళాశాలల ఏర్పాటులో తెలంగాణ వివక్షతకు గురైందని, నేడు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీఎం కేసీఆర్ జిల్లాకు ఒక్కటి చొప్పున వైద్యకళాశాలలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. బస్తీల ప్రజల కోసం అదనంగా బస్తీ దవాఖానాలు, పల్లెల్లో పల్లె దవాఖానాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు చికిత్సల కోసం ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించొద్దన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ రాఘవరెడ్డి, వైస్ ఎంపీపీ మాధవరావు, మండల అధ్యక్షులు సంజీవ్‌రావు, క్రిష్ణమూర్తి, సర్పంచ్ జంగం స్వప్న, డీఎంహెచ్ఓ గాయత్రిదేవి, వైద్య సిబ్బంది, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల నాయకులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాల ప్రారంభం

నారాయణఖేడ్(నారాయణఖేడ్): నారాయణఖేడ్ పట్టణ పరిధిలో మైనార్టీ బాలికల జూనియర్ కళాశాలను ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యాపరంగా వెనుకబడిన ఖేడ్ ప్రాంతంలో తాము అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. అక్షరాస్యతతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. అక్షరాస్యత పెరిగితేనే ప్రశ్నించే తత్వం పెరుగుతుందన్నారు. కళాశాల ప్రారంభం అనంతరం విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మంజుల, ఖాదర్, మున్సిపల్ చైర్మన్ రుబీనా నజీబ్, వైస్‌చైర్మన్ పరశురాం, జెడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్‌నాయక్, రమేశ్‌చౌహన్ పాల్గొన్నారు.

పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



మందులను పంపిణీ చేస్తున్న వైద్యుడు, రవీందర్

న్యాల్‌కల్(జహీరాబాద్): పశువులకు వ్యాధులు రాకుండా ఉండేందుకు ముందు జాగ్రతగా నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని న్యాల్‌కల్ పశు వైద్యాధికారి అజింక్యా, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రవీందర్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని డప్పూర్ గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. పశుపోషణాదారులకు మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పశువులకు వ్యాధులు రాకుండా ఉండేందుకు ఎప్పటికప్పుడు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తుందని వాటిని రైతులు, పశు పోషణాదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఎంఏ ఘనీ, రైతులు, పశు పోషణాదారులు పాల్గొన్నారు.

నేడు టీఎంఎల్ మేళా

రాయికోడ్(అందోల్): మండల కేంద్రం రాయికోడ్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉదయం 9.30 గంటలకు టీఎంఎల్(టీచర్ లెర్నింగ్ మెటీరియల్) మేళా నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి శ్రీనివాస్ తెలిపారు. సోమవారం తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు తరగతి గదుల్లో బోధనోపకరణాలతో ఏ విధంగా విద్యా బోధన కొనసాగిస్తున్నారనే అంశాలపై మేళాలో ప్రదర్శనలను ఉపాధ్యాయులు ఇస్తారన్నారు. ఉత్తమ బోధనోపకరణ నిర్వహించే వారిని జిల్లా స్థాయికి సిఫారసు చేస్తామన్నారు. మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లోని ఉపాధ్యాయులు కార్యక్రమానికి సకాలంలో హాజరవ్వాలని సూచించారు.

అక్రమ అరెస్టులతో ప్రజాస్వామ్యం ఖూనీ



ఝరాసంగంలో...



పటాన్‌చెరుటౌన్: రాస్తారోకో నిర్వహిస్తున్న పట్టణ కాంగ్రెస్ నాయకులు.

పటాన్‌చెరు టౌన్: అధికార బీఆర్ఎస్ అక్రమ అరెస్టులతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి మండిపడ్డారు. సర్పంచ్‌ల నిధుల మళ్లింపునకు నిరసనగా ఇందిరాపార్క్ వద్ద తలపెట్టిన ధర్నా కు అనుమతి నిరాకరణ, టీపీసీసీ అధ్యక్షుడి అరెస్టుకు నిరసనగా పట్టణ కాంగ్రెస్ పార్టీ రాస్తారోకో నిర్వహించామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంజీవ రెడ్డి, నేతలు భుజంగరెడ్డి, గోపాల్, ప్రకాష్, అర్జున్, కరణ్ సింగ్ పాల్గొన్నారు.

ముందస్తు అరెస్టులు

జిన్నారం(పటాన్‌చెరు): కాంగ్రెస్ నేతలను సోమవారం ముందస్తు అరెస్ట్ చేశారు. బొల్లారంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ అనిల్‌కుమార్‌రెడ్డి, నాయకులు బాలసుబ్రహ్మణ్యరెడ్డి, జిన్నారం, గుమ్మడిదల మండలకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, మద్దివీరారెడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

నారాయణఖేడ్: కాంగ్రెస్‌నేతలను పోలీసులు ముందస్తుగా అదుపులో తీసుకొని స్టేషన్‌కు తరలించారు. మధ్యాహ్నం సొంత పూచీకత్తుపై నాయకులను వదిలివేశారు. అదుపులోకి తీసుకున్న వారిలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు తాహేర్ అలీ, సాయిలు పటేల్, సాయిలు, లక్ష్మణ్, రషీద్, అశం అలీ, విఠల్‌రెడ్డి, హన్మంత్ పాల్గొన్నారు.

మనూరులో..

మనూరు, నాగల్‌గిద్ద మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులను ఎస్ఐ లక్ష్మణ్ ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మండల అధ్యక్షుడు సుభాష్‌రావు పాటిల్, నాయకులు రవి, శ్రీనివాస్‌గౌడ్, అశోక్‌రెడ్డి, విజయ్‌కుమార్, మోహన్‌రెడ్డి, తుకారాం, అమృత్, నాగల్‌గిద్ద మండల అధ్యక్షులు మానిక్‌రావుపాటిల్, శ్రీకాంత్, పుందులాల్, సత్యయ్య తదితరులు పాల్గొన్నారు.

హత్నూరలో..

హత్నూర(సంగారెడ్డి): అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని కాంగ్రెస్ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి హకీం అన్నారు. హైదరాబాద్‌కు కాంగ్రెస్ నాయకులు వెళ్లకుండా ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఎన్ఎస్‌యూఐ మెదక్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మణిదీప్, నర్సాపూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రియాజ్ అలీ, మల్లేశం, కృష్ణ, అల్తాఫ్, సదాశివులు అరెస్ట్ అయిన వారిలో ఉన్నారు.

ఝరాసంగంలో..

ఝరాసంగం(జహీరాబాద్): ఝరాసంగంతో పాటు వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో మాజీ సర్పంచ్ పెంటయ్య, మున్నా, రవి, ఫక్రొద్దీన్, సుధాకర్ రెడ్డి, మోహన్, సంగమేశ్వర్, రవికుమార్, దత్తు, ఇస్రాపుల్, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

రాయికోడ్(అందోల్): రాయికోడ్ మండల కాంగ్రెస్ నాయకులను పోలీసులు మందస్తుగా అరెస్ట్ చేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బి.నర్సింలు, రాయికోడ్, ఖాంజమాల్‌పూర్ సర్పంచ్‌లు కేదారినాథ్ పాటిల్, నరేశ్, నాయకులు పండరి, మారుతిరావ్, లక్ష్మణ్, భాగారెడ్డి తదితరులు ఉన్నారు.

వట్‌పల్లిలో..

వట్‌పల్లి(అందోల్): ధర్నాకు బయలు దేరిన నాయకులు పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాఘవేందర్, ఉప సర్పంచ్ శంషు, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, అలీం, నర్సింలు, విఠల్ పాల్గొన్నారు.

జోగిపేట(అందోల్): గ్రామ పంచాయతీలకు ఇవ్వాల్సిన నిధులను ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని కౌన్సిలర్లు చిట్టిబాబు, హరికృష్ణగౌడ్ ఆరోపించారు. కాంగ్రెస్ అధిష్టానం ఇచ్చిన పిలుపుమేరకు హైదరాబాద్‌లో ధర్నాకు వెళ్తున్న కాంగ్రెస్ నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇందులో నాయకులు రమేశ్ గౌడ్, రవిశంకర్, ఖజా, జగ్గు, అశోక్ ఉన్నారు.

సదాశివపేట(సంగారెడ్డి): మండలం నుంచి బయలుదేరిన కాంగ్రెస్ నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇందులో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, నాయకులు రాంరెడ్డి, నాగరాజ్‌గౌడ్, శంకర్‌గౌడ్, రాయపాడు రమేశ్, అంజనేయులు ఉన్నారు.

కంగ్టి(నారాయణఖేడ్): కంగ్టి పోలీసుల అదుపులో మాజీ జెడ్పీటీసీ సర్దార్ రాథోడ్, రాజారాంతండా సర్పంచ్ పల్లవి, మారుతిరెడ్డి, మైపతి, నర్సింలు, మొగలప్ప, రాంకిషన్, శివాజీ, దేవిసింగ్, నాందేవ్, బల్‌దేవ్, శ్యాంరావు తదితరులు పాల్గొన్నారు.